www.republichindustan.in
RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక




సంపుటి: 2 సంచిక: 67 | శుక్రవారం 03 జూలై 2026 | ఆదిలాబాద్ | హైదరాబాద్ | ఎడిటర్ : రాటోడ్ రాజు | పేజీలు : 4 | వెల: రూ.2.00

## శంషాబాద్ ఎయిర్పోర్టు లో మహిళలు అరెస్టు



**హైదరాబాద్ 02:** శంషాబాద్ ఎయిర్పోర్టులో తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 20 మంది మహిళలు అరెస్ట్ చేసారు. వీరంతా ఒమన్ ఎయిర్వేస్లో నకిలీ వీసాలతో మస్కట్ వెళ్లేందుకు ప్రయత్నించారు. నకిలీ వీసాలను గుర్తించడంతో ఇమ్మిగ్రేషన్ అధికారులు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. తరువాత అందరిని శంషాబాద్ ఔట్పోస్టుకు అప్పగించారు. చెల్లని వీసాలిచ్చి ఏజెంట్ మోసం చేశాడని మహిళలు వాపోయారు.

## కాబోయే నూతన దంపతుల ను ఆశీర్వదించిన మంత్రి లోకేష్



**తిరుపతి02:** తిరుపతి భూపాల్ హౌసింగ్ లోని టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ కే.గౌతమి శ్వేత నివాసాన్ని గురువారం ఉదయం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. కాబోయే నూతన వధూవరులు ఏపీ కమ్మ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, కే.గౌతమి శ్వేతలను మంత్రి లోకేష్ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ సమక్షంలో వధూవరులు ఉంగరాలు మార్చుకున్నారు. గురువారం రాత్రి తిరుమలలోని శ్రీ శృంగేరీ శారద పీఠంలో నాదెండ్ల బ్రహ్మం చౌదరి, గౌతమి శ్వేతల వివాహం జరగనుంది. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## ఇద్దరూ కలిసిరండి..

మంత్రి జూపల్లి




**హైదరాబాద్ 02:** కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై నేను స్పందించాను. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్లకు పైగా అప్పు చేసిందని వాస్తవాలు చెప్పానుని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నా వ్యాఖ్యలకు ప్రతిస్పందిస్తూ హరీష్ రావు గన్పార్క్ అమరవీరుల స్తూపం వద్దకు వస్తానన్నారు. అందుకే చెబుతున్నా? బావ?బామ్మర్ది ఇద్దరూ కలిసి గన్పార్క్కు రండి. నేను కూడా గన్పార్క్ అమరవీరుల స్తూపం వద్దకు వస్తున్నాను. మీరిచ్చిన సవాల్కు అక్కడే, ప్రజల ముందే వాస్తవాలతో సమాధానం చెబుతాను. బావ ఒకచోటబామ్మర్ది మరోచోట మాట్లాడటం ఎందుకు ఇద్దరూ కలిసి గన్పార్క్కు రండి. మీ ఇద్దరికీ ఒకేసారి అక్కడే సమాధానం ఇస్తానని అన్నారు.



## ఏజెన్సీ నియోజకవర్గాల్లో అదనంగా రెండు వేల ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

### సీఎం రేవంత్ రెడ్డికి కోరిన గిరిజన ఎమ్మెల్యేలు

హైదరాబాద్02: ఏజెన్సీ ప్రాంతంలోని శాసనసభ నియోజకవర్గాల్లో అదనంగా 2 వేల ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆదివాసీ, గిరిజన ప్రాంత శాసనసభ్యులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని కోరారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క నేతృత్వంలో ఆదివాసీ, గిరిజన శాసనసభ్యుల బృందం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి కలిసి ఆ మేరకు ఒక వినతిపత్రాన్ని అందజేశారు. ఆదివాసీ ప్రాంతాల్లో పోడు భూములకు పట్టాలు ఇవ్వడంతో పాటు ఇందిర గిరి జల వికాసం పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఐటీడీఏలను మరింత బలోపేతం చేయడంతో పాటు గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఇంటర్ వరకు అప్ గ్రేడ్ చేయాలని కోరారు. ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ (అశ్వారావుపేట), పాయం వెంకటేశ్వర్లు (పినపాక), కోరం కనకయ్య (ఇల్లందు), తెల్లం వెంకట్రావు (భద్రాచలం), వెడ్మ బొజ్జు (ఖానాపూర్) ఉన్నారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, , అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహమ్మద్ అజారుద్దీన్ కూడా ఉన్నారు.

## భట్టితో సిఎస్ మర్యాదపూర్వక భేటీ



**హైదరాబాద్జూలై 02:** రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం మధ్యాహ్నం తెలంగాణ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో భేటీ అయ్యారు. సిఎస్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం డిప్యూటీ సిఎంను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు క్షేమసమాచారాలుచర్చించారు.



## చర్చలకుసిద్ధం..ఎప్పుడైనా..ఎక్కడైనా

**హైదరాబాద్02:** ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రులు హరీష్ రావు ,కేటీఆర్ గురుకులాల పై ఆరోపణలు చేశారు.. ఆరోపణలు ఆధారాలతో సహా నిరూపించాలి.. మేము చర్చకు సిద్ధం గన్ పార్క్ వద్దకు వచ్చాం. మీ మాజీ మంత్రులు ఆధారాలతో సహా వస్తె ప్రెస్ క్లబ్ కి కూడా రావడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం నాడు అయన గన్ పార్క్ దగ్గర మీడియాతో మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ మొత్తం టెండర్లు 1143 కోట్లు ఒకసారి 2 వేల కోట్లు ,3 వేల కోట్లు అని ఆరోపణలు చేశారు. ప్రవీణ్ కుమార్ కరీంనగర్ ఎస్పీ గా ఉన్నప్పుడు విద్యార్థి నాయకులుగా మా నిజాయితీ తెలుసు. మేము చర్చ చేయడానికి గన్ పార్క్ వద్దకు వచ్చాం.



## వారెవ్వా మీ డ్రామాలు బిగ్ బాస్ షో ను తలపిస్తోంది

2వ పేజీలో...

**హైదరాబాద్02:** గురువారం హైదరాబాద్ లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల సవాళ్లు, ప్రతిసవాళ్లనూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు,బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నటన అద్భుతం. ప్రతి వారం ముందే రిహార్సల్ చేసి పోటాపోటీగా నటనలో జీవిస్తున్నారని వ్యాఖ్యానించారు. అబద్దాలకు ఆస్కార్ అవార్డు ఇస్తే ఇద్దరూ అర్హులే. అయినా తెలంగాణ ప్రజలేమైనా ఎడ్డోళ్లనుకుంటున్నారా? మిమ్ముల్ని చూసిన నవ్వుకుంటున్నారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు ఆధ్వర్యంలో డేట్, టైం,వేదిక ఫిక్స్ చేస్తాం. గురుకులాల టెండర్లు, తెలంగాణ అప్పులతోపాటు అవినీతి,అక్రమాలపైనా చర్చిద్దాం రండని అన్నారు. ప్రజల ప్రశ్నలకు జవాబిచ్చేందుకు సిద్దమా, కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనా వైఫల్యాలను ప్రజల ముందుంచేందుకు మేం రెడీ. మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఖర్చు చేసిన నిధులు, అందించిన సంక్షేమ కార్యక్రమాలపైనా చర్చిద్దాం రండి. మీరు ఇట్లనే డ్రామాలాడితే జనం ఛీ కొట్టడం ఖాయం. ఈ రాజకీయ బిగ్ బాస్ షోలో ప్రజలు డబుల్ ఎలిమినేషన్ కోరుకుంటున్నారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ఆకాంక్షిస్తున్నారని అయన ఎక్స్ వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతల తీరును ఎండగట్టారు.

## అరెస్టు చేసినవానికి వెంటనే విడుదల చేయాలి

కేటీఆర్



**హైదరాబాద్02:** బీఆర్ఎస్తో చర్చకు సిద్ధమని సవాల్ విసిరిన ముఖ్యమంత్రి మరోసారి పారిపోయారు. సందట్లో సడేమియా అన్నట్టు... మంత్రి జూపల్లి వస్తానని చెప్పి ఆయన కూడా తోక ముడిచారు. మేమంతా ఉదయం 10 గంటలకు తెలంగాణ భవన్కు వచ్చి కూర్చున్నామని కేటీఆర్ అన్నారు. మంత్రి జూపల్లి రాలేదని గన్ పార్క్ కు బయలుదేరిన హరీష్ రావు గారిని ఇతర నేతలను గేటు దాటక ముందే దుర్మార్గంగా అరెస్టు చేశారు. మీరు చేసిన అవినీతి మీద, అప్పుల మీద బీఆర్ఎస్తో చర్చ అంటే ఇంత భయం ఎందుకు చేతకాని వాళ్లు ఎందుకు సవాళ్లు చేయాలి? కాంగ్రెస్ మంత్రులు చర్చకు వస్తే రాష్ట్ర ప్రజల ముందు అన్ని వాస్తవాలు ఉంచుదామని అనుకున్నాం. సవాళ్లు స్వీకరించే సత్తా ముఖ్యమంత్రి, మంత్రులకు లేదని మరోసారి తేలిపోయింది. దమ్ముంటే వెంటనే ప్రత్యేక అసెంబ్లీ సెషన్ పెట్టండి. 30 నెలల మీ పాలనలో చేసిన దగా, మోసం, వైఫల్యాలతో పాటు అన్ని అంశాలపై చర్చిద్దాం. హరీష్ రావు తో పాటు అరెస్టు చేసిన ఇతర నేతలను వెంటనే విడుదల చేయండని అన్నారు.

## మెరుగైన సవరణలతో వీబీ జీరామ్జీ.

### గ్రామాల ముఖచిత్రం మార్చే కార్యక్రమం : సీఎం చంద్రబాబు



**తిరుపతి జిల్లా02:** వీబీజీ రామ్ జీని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామని, ఇది గ్రామాల ముఖచిత్రం మార్చే కార్యక్రమమని సీఎం చంద్రబాబు వివరించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వీబీ జీరాంజీ ప్రారంభోత్సవం తిరుపతి జిల్లా ముక్కవారిపల్లెలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు? మాట్లాడుతూ మెరుగైన సవరణలతో వీబీ జీరామ్జీని మళ్లీ తీసుకొచ్చారని తెలిపారు. మోదీ నాయకత్వంలో భారత్ అగ్రగామిగా ఎదుగుతోందని కొనియాడారు. వీబీ జీరాంజీ కోసం కేంద్రం రూ.7,700 కోట్లు, రాష్ట్ర వాటా 4 వేల కోట్లు మొత్తం 11 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు సీఎం వివరించారు. వీబీజీ రామ్జీని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామన్నారు. పని రోజులు వంద నుంచి 125 రోజులకు పెంచడం సంతోషించే విషయమని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. వీబీ జీరామ్జీ కింద ఏ అభివృద్ధి పని అయినా చేసుకోవచ్చని భూసార పరిరక్షణ, రహదారులు, డ్రెయినేజీలు నిర్మించుకోవచ్చని సీఎం సూచించారు



## బోడుప్పల్లో ఉద్రిక్తత.. కల్వకుంట్ల కవిత అరెస్ట్

**హైదరాబాద్, జూలై 2:** తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ శివారులోని బోడుప్పల్లో గురువారం ఆమె నిరసన కార్యక్రమం నిర్వహిస్తుండగా ఈ పరిణామం చోటుచేసుకుంది. కవితతో పాటు పలువురు తెలంగాణ జాగృతి నేతలు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్కు తరలించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చడం లేదని కవిత ఆరోపించారు. ఉప్పల్ భగాయత్ వంటి ప్రాంతాల్లో ఉద్యమకారులకు భూములు కేటాయించడంలో ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని, ఇచ్చిన హామీలను విస్మరిస్తోందని ఆమె విమర్శించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆమె ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఆందోళన సందర్భంగా పోలీసులు, నిరసనకారుల మధ్య స్వల్ప వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. ముందస్తు వ్యూహంలో భాగంగా ఉప్పల్ భగాయత్ గ్రౌండ్స్లో నిర్వహించాలనుకున్న భూపోరాట సభను పోలీసులు భారీ బారికేడ్లతో అడ్డుకోవడంతో కవిత తన వ్యూహాన్ని మార్చారు. ఎలాగైనా నిరసన గళాన్ని వినిపించి తీరుతామని సభా వేదికను మేడిపల్లి - చెంగిచెర్ల, బోడుప్పల్ సరిహద్దుల్లో ఉన్న భగయత్ నగర్ మైదానానికి మార్చారు. కవిత నేతృత్వంలో కార్యకర్తలంతా



## అయోధ్య పై నబీన్ మాట్లాడరేం

### పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

**హైదరాబాద్ 02:** అయోధ్య రామ మందిరంలో హుండీ కానుకల దోపిడీ గురించి ఆయన ఎందుకు మాట్లాడలేదుబీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రాష్ట్ర పర్యటన అట్టర్ ఫ్లాప్ అయిందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఎద్దేవా చేశారు. అయోధ్య రామ మందిరంలో హుండీ కానుకల దోపిడీ గురించి ఆయన ఎందుకు మాట్లాడలేదు, కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలంటూ తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసినా ఎందుకు పట్టించుకోవడం లేదు, అని ప్రశ్నించారు. ప్రజలు ప్రస్తుతం బీజేపీ ముక్త్ భారత్ను కోరుకుంటున్నారని పేర్కొన్నారు. గాంధీభవన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ. గతంలో సీఎం రేవంత్ అన్నట్లుగా రాష్ట్రంలో 2034 వరకూ కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందన్నారు. బీజేపీ ఎన్ని పార్టీలతో కలిసి వచ్చినా తెలంగాణలో కాంగ్రెస్ ను ఓడించలేదని ధీమా వ్యక్తం చేశారు. కులం, మతం పేరుతో ఎంత రెచ్చగొట్టాలనుకున్నా ఇక్కడి ప్రజలు సంయమనం పాటిస్తారని అన్నారు. కేసీఆర్ చేసిన అప్పుల్ని తీర్చడానికే ప్రభుత్వం నానా తంటాలు పడుతుంటే, కొత్తగా వీబీ జీరామ్జీ పేరిట కేంద్రం కొత్తగా భారం మోపడం సరికాదన్నారు. మూసీ ఆధునికీకరణ తొలి దశ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.7వేల కోట్లని, అందులో లక్షల కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.

# యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడే వారిపై పైన కఠిన చర్యలు



**సిద్దిపేట 02:** జిల్లాలో యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడే వారిపై పైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె.హైమావతి హెచ్చరించారు. ఇటీవల చేర్యాల మండలంలో శ్రీసాయి శివ ఫెర్టిలైజర్ సేల్స్ షాప్ లో యూరియా సరఫరా లో కొంత అక్రమాలు జరిగినట్టు మా దృష్టికి రావడం జరిగిందని, వెంటనే జిల్లా వ్యవసాయ అధికారి ద్వారా ఎంక్వయిరీ చేసినప్పుడు ప్రాథమిక ఎంక్వయిరీ రిపోర్టులో శ్రీ సాయి శివ ఫెర్టిలైజర్ సేల్స్ షాప్ అతను సందీప్ రెడ్డి ఈ పాస్ మిషన్ ద్వారా హోల్సేల్ డీలర్స్ నుంచి 6429 బ్యాగుల యూరియాని తీసుకొని దానిని కన్ఫర్మేషన్ చేయకుండా, అక్రమంగా ఇతనే రైతుల పేర్లను రైతుల ఆధార్ కార్డు ఆధారంగా తీసుకొని సేల్ చేసినట్టు చూపించి అక్రమాలకు పాల్పడినట్టు తెలిసిందని అన్నారు. ఈ విధంగా యూరియాను మిస్ చేశారు కాబట్టి ఇతనిపై వెంటనే ఎంక్వయిరీ చేసి పోలీస్ కేసు నమోదు చేయడంతో వెంటనే అతన్ని పోలీసులు అరెస్టు చేశారన్నారు. అలాగే అతని లైసెన్సును కూడా వ్యవసాయ శాఖ రద్దు చేసిందని తెలిపారు.సిద్దిపేట అర్బన్ మండలంలోని శ్రీఆంజనేయ ఫర్టిలైజర్స్, శ్రీగణేష్ ట్రేడర్స్ హోల్ సేల్ డీలర్ల నుండి ఇతనికి యూరియా బ్యాగులను సప్లై చేయడం జరిగిందని, ప్రాథమిక విచారణలో వీరు సప్లై చేసిన యూరియా మిస్ యూస్ అయింది కాబట్టి ఇందులో ఇన్వాల్వ్ అయి ఉన్నారు కాబట్టి ఈ రెండు షాపులు శ్రీ ఆంజనేయ ఫెర్టిలైజర్స్ మరియు శ్రీగణేష్ ట్రేడర్స్ ల లైసెన్స్ లను వ్యవసాయ శాఖ డైరెక్టర్ రద్దు చేశారని తెలిపారు.అదేవిధంగా యూరియా డైవర్షన్ జరుగుతున్న, అక్రమాలు జరుగుతున్న చేర్యాల మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్ స్వామి సరిగా పర్యవేక్షణ చేయకపోవడం మూలంగా వెంటనే అతని విధుల్లో నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ యూరియా మిస్ యూస్ సంఘటనలో ప్రమేయం ఉన్న ఇతరుల గురించి కూడా ఎంక్వయిరీ చేస్తున్నామని గుర్తించిన తర్వాత వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యూరియా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి రైతులకు సబ్సిడీతో పంపిణీ చేసేందుకు వస్తుందని, ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రకారం యూరియా అక్రమ సరఫరాకు ఎవరు పాల్పడిన, యూరియా అక్రమాలకు పాల్పడిన వారి పైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వానికి అధికారం ఉందని కాబట్టి జిల్లాలో ఎలాంటి యూరియా అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# బోడుప్పల్‌లో ఉద్రిక్తత.. కల్వకుంట్ల కవిత అరెస్ట్

మొదటిపేజీ తరువాయి...

ఒక్కసారిగా ఆ ప్రాంతానికి దూసుకెళ్లడంతో అక్కడ ఒక్కసారిగా హైడ్రామా నెలకొంది. అయితే అప్పటికే విషయం తెలుసుకున్న వందలాది మంది పోలీస్ బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఆందోళనకారులను నిలువరించే ప్రయత్నం చేశాయి.ఈ క్రమంలో పోలీసులకు, తెలంగాణ రక్షణ సేన శ్రేణులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. నిరసనకారులను చెల్లాచెదురు చేసేందుకు పోలీసులు గట్టిగా ప్రయత్నించడంతో అక్కడ లాఠీచార్జ్ జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ తీవ్రమైన తోపులాట మధ్య కల్వకుంట్ల కవిత నియంత్రణ కోల్పోయి కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో ఆమెకు చేతులు, మోకాళ్లకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. ప్రభుత్వం తాము అడిగిన న్యాయమైన డిమాండ్లపై చర్చించకుండా, ఇలా పోలీసులతో దాడులు చేయించడం ప్రజాస్వామ్యమా అని కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం అత్యంత నాటకీయ పరిణామాల మధ్య పోలీసులు కవితను, ఇతర ముఖ్య నేతలను బలవంతంగా లాక్కెళ్లి పోలీస్ వాహనాల్లోకి ఎక్కించారు. ఆమెను అదుపులోకి తీసుకున్న భద్రతా బలగాలు అక్కడి నుండి నేరుగా బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించాయి. తాము కేవలం ఎన్నికల హామీలను నెరవేర్చాలని శాంతియుతంగా పోరాడుతుంటే, ప్రభుత్వం లాఠీలు, రబ్బరు తూటాలతో భయపెట్టాలని చూస్తోందని, ఇలాంటి చర్యలకు తాము భయపడబోమని కవిత స్టేషన్ నుంచి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కవిత అరెస్ట్ వార్త తెలియడంతో బొల్లారం పోలీస్ స్టేషన్ వద్దకు టీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో అక్కడ



భారీ భద్రతను ఏర్పాటు చేశారు.ఈ భూపోరాట పరిణామాలు తెలంగాణ రాజకీయాల్లో ఒక్కసారిగా వేడిని పెంచాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమాన్ని విస్మరించి, భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తోందని, కానీ తమ పార్టీ నిరుద్యోగులు, మహిళలు, ఉద్యమకారుల పక్షాన నిరంతరం పోరాడుతుందని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఈ ఘటనతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి 'తెలంగాణ రక్షణ సేన' క్షేత్రస్థాయిలో మరింత దూకుడుగా వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో విశ్లేషణలు వస్తున్నాయి.అనంతరం కవితను, ఇతర నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్టుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# గూడూరులో 751 గ్రాముల గంజాయితో ముగ్గురు అరెస్ట్



**గూడూరు, జూలై 02:** గూడూరు పట్టణంలోని పులకుర్తి క్రాస్ రోడ్డులో ఉన్న శ్రీ చింతలముని స్వామి ఆలయం సమీపంలో 751.20 గ్రాముల గంజాయితో ముగ్గురు వ్యక్తులను గూడూరు పోలీసులు అరెస్ట్ చేశారు.కోడుమూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. తబ్రేజ్ సమాచారం మేరకు, గూడూరు ఎస్ఐ బి. రాజ కుళ్లయప్ప ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో సీబీ షైన్ మోటార్ సైకిల్ (ఏపీ-39-బీఈ-7555)పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, గెజిటెడ్ అధికారి మరియు స్వతంత్ర పంచాయతీదారుల సమక్షంలో సోదా చేపట్టారు. వారి వద్ద ఉన్న మూడు కవర్లలో మొత్తం 751.20 గ్రాముల గంజాయి లభ్యమైంది.ఈ సందర్భంగా గంజాయితో పాటు ఒక వివో మొబైల్ ఫోన్, గంజాయి రవాణాకు ఉపయోగించిన హీరో సీబీ షైన్ మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు చేసిన వారిలో గూడూరుకు చెందిన భక్త కృష్ణమూర్తి (40), పొన్నకల్ గ్రామానికి చెందిన బోయ వెంకట్రాముడు (58), ప్రస్తుతం గూడూరులో నివాసం ఉంటున్న సి.బెలగల్ మండలం బురందొడ్డి గ్రామానికి చెందిన బెస్త ఉదయ్ కుమార్ (20) ఉన్నారు.నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం-1985లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలని గూడూరు పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**బీ.ఎల్.ఓ.ల ఇంటింటి ఫారాల పంపిణీని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత,గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి,జూలై 02:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అధికారులను ఆదేశించారు.గురువారం కొడిమ్యాల మండలంలోని శనివారం పేట గ్రామంలో బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు.ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వే-రీ సర్వే సందర్భంగా కొడిమ్యాల మండలంలోని శనివారం పేట గ్రామంలో భూముల రీ-సర్వేకు సంభందించిన అవగాహణ సదస్సు ( గ్రామ సభ) నిర్వహించారు. భూమి రీ- సర్వే చేయుటలో చట్టం పరిదిలో ఉన్న సర్వే ఎ బౌండరీదరీ యాక్ట్, 1923 గురించి మరియు సర్వే కార్యాక్రమాల గురించి, సర్వే చేయు పని విదానాల గురించి, ఈ గ్రామ సభలో గ్రామ రైతులకు, గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, భూమి కొలతల ఏ.డి కిషన్ ప్రసాద్, తహసీల్దార్, ఎంపిడిఓ, సంబంధిత సిబ్బంది, బీఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డులో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చోటు ఏది

**నువ్వు చంద్రబాబు ఆంధ్ర బానిసవు**

**యాదాద్రి నర్సన్న సాక్షిగా నిరూపితమైంది**

**రేవంత్ ఇదేం బానిసత్వం....బిటిటిడి తరహాలో సలహా మండలి ఏర్పాటు చేయాలి**

**బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి**



**భువనగిరి జులై 02:** తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్లుగా గతంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి డివిజన్ ఇన్చార్జిగా ఉన్న చింతల వెంకటేశ్వర రెడ్డి నాయకత్వంలో ఆరోజు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో కూర్చొని సంవత్సరంలో ఏర్పాటు చేసిన బోర్డు సభ్యుల నియామకంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం ?? మందిని నియమిస్తే, ??గురు సభ్యులను చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బోర్డు సభ్యులుగా తీసుకోవడం జరిగింది.ముగ్గురు సభ్యులు భువనగిరి నుంచి ఒకరు యాదగిరిగుట్ట నుంచి తీసుకోవడం జరిగింది ఈరోజు ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఒక్కరికి కూడా అవకాశం కల్పించకపోవడం అత్యంత బాధాకరమని చింతల వెంకటేశ్వర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వం డబ్బున్న బడా నాయకులకు అవకాశం కల్పించారు నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు లోకల్ వాళ్లకు ఒక్కరు కూడా అవకాశం కల్పించలేదని విమర్శించారు.ఆరోజు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారితో కూర్చొని బోర్డు ఏర్పాటు చేశారు ఈ విషయం అప్పటి కాంగ్రెస్ నాయకులకు అందరికీ తెలిసేది సామాన్య మానవులకు సామాన్య కార్యకర్తలకు అవకాశం కల్పించారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెను వెంటనే స్పందించి, ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి మరో ఆరుగురిని యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమించాలని ఃఖీూ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.చరిత్రలో స్థానికులకు ధర్మకర్తల మండలిలో స్థానం కల్పించకపోవడం ఇదే మొదటిసారి.. ఇది చాలా బాధాకరమని ఆయన అన్నారు.

# చర్చలకుసిద్ధం..ఎప్పుడైనా..ఎక్కడైనా

మొదటిపేజీ తరువాయి...

మొత్తం కొనుగోలు ప్రక్రియలో 687.77 కోట్లు టెండర్లు ,ప్రభుత్వ రంగ సంస్థలు 455.23 కోట్లు ఇవ్వడం జరిగింది..మొత్తం 1143 కోట్లు . మొత్తం టెండర్లు 1143 కోట్లు అయితే 2 వేల కోట్లు ,3 వేల కోట్లు అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులు మఫాత్ లాల్ బట్టలు ధరించవద్దా. మాఫత్ లాల్ మాకు ఏమైనా చుట్టమ. తెలంగాణ పోరాట వీరులుగా మేము బహిరంగ చర్చకు సిద్ధం. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నువ్వు ఐపీఎస్ గా చేసిన వ్యక్తివి చట్టసభల్లో లేవు.. మాజీ మంత్రులు చర్చకు రావాలి. దేవాలయం లాంటి శాసనసభలో ఆరోపణలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. మొత్తం టెండర్లు కూడా 2 వేల కోట్లు కాదు, ఒకసారి 2 వేల కోట్లు ,3 వేల కోట్లు . ప్రవీణ్ కుమార్ సెక్రటరీ గా గత 10 సంవత్సరాలుగా సోషల్ వెల్ఫేర్ లో మీరు చేసిన అవినీతిపై విచారణ చేయాలని సీఎం కు ముగ్గురం మంత్రులం విచారణ చేయాలని లేఖలు రాస్తామని అన్నారు.మాజీ మంత్రి కేటీఆర్ గత 10 సంవత్సరాలుగా అవినీతి చేసిన వ్యక్తి ఏదో మాట్లాడడం కాదు. మేము తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర అసెంబ్లీ ముందు ఉన్నాం చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. మేము ప్రెస్ క్లబ్ కి కూడా రావడానికి సిద్ధంగా ఉన్నాం..ఎవరికి పడితే వారికి జవాబు చెప్పం.. మీ మాజీ మంత్రులు రావాలి. మీ దగ్గర ఆధారాలు తీసుకొని రావాలి. టెండర్లు పారదర్శకంగా ఉందా లేదా చూస్తాం... అందులో ఏ కంపెనీ వస్తె దానికి ఇచ్చారు. కేసీఆర్ ని కోరుతున్న ఇలాంటి దగల్బుజి వారిని జాగ్రత్తగా ఉంచండి. మేము అవినీతి చేసినట్టు నిరూపిస్తే మీ దగ్గర ఆధారాలు చూపిస్తే మేము ముక్కు నెలకు రాసి రాజీనామా చేస్తాం. శాసన సభ కి రండి చర్చిద్దాం.. లేదా ప్రెస్ క్లబ్ కి మేము మంత్రులుగా వస్తాం మీ మాజీ మంత్రులు రావాలి. ప్రజా పాలన ప్రభుత్వం లో పేదలకు న్యాయం జరగాలని పని చేస్తున్నాం. 27 గురుకులాలు ఉంటే అందులో మీకు సంబంధించిన ప్రైవేట్ భవనాల్లో పెట్టుకున్నారు.. మేము ఎక్కడ బకాయిలు లేకుండా గ్రీన్ చానెల్ ద్వారా చెల్లిస్తున్నాం. ప్రవీణ్ కుమార్ ఒళ్ళు,నాలుక దగ్గర పెట్టుకొని మాట్లాడాలి..ఎవరు ఏది పడితే అది మాట్లాడితే జాగ్రత్త. కేసీఆర్ శాసనసభ కు రావాలి మేము చర్చకు సిద్ధం.. మేము వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. మేము తప్పు జరిగితే అధికార పార్టీపైనే కోట్లాడిన వ్యక్తులమని అన్నారు.

# అయోధ్య పై నబీన్ మాట్లాడరేం

మొదటిపేజీ తరువాయి...

కాగా,యాదగిరిగుట్టను గొప్పగా తీర్చిదిద్దాలన్నది సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచన అని, ఆ నేపథ్యంలోనే పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా కొందరు వ్యక్తులు, నిష్ణాతులతో ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేశారని తెలిపారు. దాన్ని రాజకీయ కోణంలో చూడాల్సిన అవసరం లేదన్నారు. భగవంతుడి దగ్గర ప్రాంతాలు ఉండవని, టీడీటీ పాలకమండలిలో తెలంగాణ వ్యక్తులు లేరా అని ప్రశ్నించారు. మండలి నియామకంలో తనను సంప్రదించలేదంటూ రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తానని, ఈ అంశంపై తాను రాజగోపాల్‌రెడ్డితో మాట్లాడానని, సీఎంతోనూ మాట్లాడతానన్నారు. అక్కడి అవసరాల దృష్ట్యా కొన్ని నిర్ణయాలు తీసుకుంటామని, అన్నింట్లో అందర్నీ భాగస్వాములను చేయలేమని చెప్పారు.

# హాజీపూర్ తండాలో నర్సరీ, కంపోస్ట్ షెడ్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఆయిల్ పామ్ సాగుతో రైతుల ఆదాయం పెంచాలి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**ఎల్లారెడ్డి 02:** మండలం హాజీపూర్ తండా గ్రామ పంచాయతీని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం సందర్శించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని, కంపోస్ట్ షెడ్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్, గ్రామస్థులతో కలెక్టర్ మాట్లాడి, నర్సరీ నిర్వహణ, కంపోస్ట్ తయారీ విధానాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి, మొక్కల పెంపకం, సేంద్రీయ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ,గ్రామ పంచాయతీ నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కలను ఉత్పత్తి చేసి, హరితహారాన్ని విజయవంతం చేయాలి. కంపోస్ట్ షెడ్లను సద్వినియోగం చేసుకుని సేంద్రీయ ఎరువుల తయారీని పెంచాలి. రైతుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తోంది. తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ సాగును రైతులు విస్తృతంగా చేపట్టాలి. వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, సబ్సిడీలపై పూర్తి అవగాహన కల్పించాలి. గ్రామ స్థాయిలో స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఏపీవో, వ్యవసాయ అధికారి, సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# బోథ్‌లో ఘనంగా రైతు భరోసా సంబరాలు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రైతు పక్షపాతి ఆడే గజేందర్**

**9 రోజుల్లో 9000 వేల కోట్లు రైతు భరోసా విడుదల**



**జననినాదం,భోథ్ జూలై 02:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాల సందర్భంగా బోథ్ పట్టణంలో రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి సంబరాలు జరుపుకున్నారుఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. రైతులకు సబ్సిడీపై పత్తి విత్తనాలు, కందుల విత్తనాలు, సోయాబీన్ విత్తనాలు అందించడంతో పాటు స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, స్ప్రేయర్లు, ఉద్యానవన పథకాల ద్వారా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని పేర్కొన్నారు అంతేకాకుండా రైతులు పండించే ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు చేయడం, రైతు రుణమాఫీ అమలు చేయడం, రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,బోథ్ మండల అధ్యక్షుడు మెరుగు భోజన్న, రాష్ట్ర టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కుర్మే మహేందర్,బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి,ఆదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,మాజీ బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహ దాస్ మాజీ ఎంపీటీసీ చాట్ల ఉమేష్,బోథ్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రాజు రెడ్డి,మాజీ డైరెక్టర్ అబ్రార్,ఆత్మ డైరెక్టర్లు అబుద్, రహీమొద్దీన్, కుచ్లపూర్ ఉప సర్పంచ్ అరుణ్ రెడ్డి,సీనియర్ నాయకులు మొహమ్మద్,హసీబ్,ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ కన్వీనర్ అనుపట్ల సంజీవ్, అచ్యుతానంద రెడ్డి, బీరం రవి,గడ్డల నారాయణ,భీమా భూచన్న,బోథ్ నియోజకవర్గ మాజీ అధికార ప్రతినిధి యండి సద్దాం,జగన్,షేక్ షకీర్,మారుతి తదితరులు ఉన్నారు

R. HINDUSTAN
రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక
RNI REG.NO. TELTEL/2021/83468

# భూ సర్వే ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధిజూలై 02:** ప్రభుత్వ ఆదేశం ప్రకారం జిల్లాలో భూ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండలం మద్దికల్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల తహసిల్దార్ సదానందం తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను చూసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటగా గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ సర్వే సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ చర్యలలో భాగంగా నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, న్యాయపరంగా రావలసిన భూమి అందుతుందని తెలిపారు. సర్వేయర్లు, ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి పాఠశాలల్లోని తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి విద్యార్థులను పాఠశాలలకు పంపించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, విద్యార్థులు గైర్హాజరు కాకుండా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంక్, పైపు లైన్ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి సందర్శించారు. ప్రజలకు నిరంతరంగా త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పథకంలో చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేసే విధంగా గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చదువు మధ్యలో ఆపొద్దు.. ఉన్నత విద్యే ఉజ్వల భవిష్యత్తుకు బాట

**ఐటీడీఏ పీవో మంద మకరందు**



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 02:** పదో తరగతి అనంతరం ఎట్టి పరిస్థితుల్లోనూ చదువును మధ్యలో నిలిపివేయవద్దని, ఉన్నత విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవచ్చని ఐటీడీఏ పీఓ మంద మకరందు విద్యార్థులకు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని టిడబ్ల్యు మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌ను సందర్శించి, పదో తరగతి విద్యార్థులకు ప్రేరణాత్మక తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత విద్య, కెరీర్ ప్రణాళిక, లక్ష్య సాధన, పోటీ పరీక్షలు, భవిష్యత్తులో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఇంటర్మీడియట్ అనంతరం సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి కోర్సులు, ప్రభుత్వ ఉద్యోగాలు, పోటీ పరీక్షలు తదితర రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యంతో కృషి చేసి విద్య ద్వారా జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించే ఉద్దేశంతో వోకాబ్యులరీ ఆధారిత పదాల ఆటలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆంగ్ల పదసంపదను పెంపొందించుకోవడంతో పాటు నేర్చుకునే ప్రక్రియను ఆసక్తికరంగా మార్చుకున్నారు. అనంతరం ఆసిఫాబాద్‌లోని యువజన శిక్షణ కేంద్రం (వైటీసీ)ను సందర్శించిన ప్రాజెక్టు అధికారి, అక్కడ జరుగుతున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. శిక్షణ పొందుతున్న యువతతో మాట్లాడి, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి, స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. కేంద్రంలో శిక్షణ నాణ్యత, హాజరు, సౌకర్యాలపై అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు.

# ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో 10 డయాలసిస్ బెడ్లను,ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్.**



**జగిత్యాల జిల్లా , జూలై 02 :** ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన 10 డయాలసిస్ బెడ్లను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి - శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ..జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఉత్తర తెలంగాణలోనే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న ప్రధాన వైద్య కేంద్రంగా అభివృద్ధి చెందుతుండటం ఆనందంగా ఉందన్నారు. ఆసుపత్రిలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్), క్రిటికల్ కేర్ బ్లాక్‌లలో రోగుల రద్దీ రోజురోజుకూ పెరుగుతోందని, వాటి నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు. జగిత్యాలతో పాటు నిర్మల్, మంచిర్యాల జిల్లాలు, గోదావరి అవతలి ప్రాంతాల నుంచి వచ్చే రోగుల్లో గణనీయమైన సంఖ్యలో ప్రజలు ఇక్కడే చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా సింగిల్ యూజ్ (డిస్పోజబుల్) విధానంలో డయాలసిస్ సేవలు అందించడంతో పాటు, ఎరిత్రోపాయిటిన్, ఐరన్ కరెక్షన్ వంటి చికిత్సలను కూడా పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. హెచ్ఐవి/ఎయిడ్స్‌తో బాధపడుతున్న డయాలసిస్ రోగుల కోసం ప్రత్యేక బెడ్‌ను ఏర్పాటు చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రజారోగ్యానికి ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. మెడికల్ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడీ డాక్టర్ సుభాష్ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది అంకితభావంతో సేవలందిస్తున్నారని కొనియాడారు. తాను కూడా వైద్యుడినే కావడంతో ఆసుపత్రి అవసరాలను వెంటనే గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నిమ్స్ నెఫ్రాలజీ విభాగం సహకారంతో రోగులకు అవసరమైన ఫిస్టులా శస్త్రచికిత్సలు నిర్వహించి తిరిగి జగిత్యాలకు పంపుతున్నారని తెలిపారు.

జగిత్యాల మెడికల్ కాలేజీ అభివృద్ధిలో నిమ్స్‌కు చెందిన డాక్టర్ గంగాధర్ విశేష కృషి చేశారని, ప్రస్తుతం ఒకే క్యాంపస్‌లో 730 పడకల సామర్థ్యంతో అత్యాధునిక వైద్య సేవలు అందించే స్థాయికి ఆసుపత్రి చేరుకుందని అన్నారు. గతంలో జగిత్యాల మెడికల్ కాలేజీకి 334 మంది వైద్యులు, 368 మంది స్టాఫ్ నర్సుల పోస్టులు మంజూరు కావడం వల్ల వైద్య సేవలు మరింత బలోపేతమయ్యాయని గుర్తు చేశారు. ఉత్తర తెలంగాణకే జగిత్యాల ఒక ప్రధాన మెడికల్ హబ్‌గా ఎదుగుతోందని, నూతనంగా ప్రారంభించిన ఈ 10 డయాలసిస్ బెడ్ల ద్వారా కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న నిరుపేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ..జగిత్యాల జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు జగిత్యాలను ఉత్తర తెలంగాణలో ప్రధాన మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్న శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ప్రారంభించిన 10 డయాలసిస్ బెడ్లు కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి రోగులకు ఎంతో ఊరటనిస్తాయని పేర్కొంటూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న నాణ్యమైన వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డిపార్ట్మెంట్ ఎచ్ఓడి డా. సుభాష్, సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, ఏవో వేణు, ఆర్ఎంఓ నరేష్, విజయ్ రెడ్డి, కౌన్సిలర్స్ పిట్ట ధర్మరాజు, కూతురు శేఖర్, బొలుసాని శ్రీనివాస్, కోరే జయ గంగమల్లు, జంబర్తి గంగలక్ష్మి రాజ్ కుమార్, ప్రశాంత్ రావు, ఎద్దిని టీవీ సూర్యం, మాజీ చైర్మెన్ గిరి నాగ భూషణం, నాయకులు రేపల్లె హరికృష్ణ, చందా పృథ్వీ, మెడికల్ సిబ్బంది, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ డెలివరీ ప్రక్రియ వేగవంతం చేయాలి



**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**

**మంచిర్యాల ప్రతినిధిజూలై 02:** జిల్లాలోని రైస్ మిల్లర్లు 2025-26 రబీ సీజన్ సంబంధిత ధాన్యం సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) ఛాంబర్ లో పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి రైస్ మిల్లర్లతో సీఎంఆర్ డెలివరీ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 ప్రస్తుత రబీ సీజన్ సంబంధిత సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలని, 2024-25 రబీ, 2025-26 ఖరీఫ్ సీజన్ల సంబంధిత ధాన్యం సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ కార్యాచరణ రూపొందించాలని, మిషన్ కె 100 లో భాగంగా సిఎంఆర్ డెలివరీ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 15వ తేదీలోగా ధాన్యం వేలానికి సంబంధించిన బకాయిలను 100 శాతం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సమర్థవంతంగా చేపట్టాలి



**మంచిర్యాల ప్రతినిధిజూలై 02:** జిల్లాలో చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలోని 191వ పోలింగ్ కేంద్రాన్ని మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి సందర్శించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై బూత్ స్థాయి అధికారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, పంపిణీ చేసిన ఫారాలను వివరాలు నమోదు చేసిన తర్వాత సంబంధిత ఓటరు నుండి తిరిగి తీసుకొని బి.ఎల్.ఓ. యాప్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలలో వివరాలు నమోదు చేయడంపై ఓటర్లకు అవగాహన కల్పించాలని, బూత్ స్థాయి ఏజెంట్ల సహకారంతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం చెన్నూర్ లోని ఎం.ఎల్.ఎస్. పాయింట్ గోదామును పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి తనిఖీ చేసి ధాన్యం లోడింగ్, పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. గోదాము నుండి ధాన్యం లోడింగ్, పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, వీలైనంత త్వరగా డీలర్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం తరలింపులో జాప్యం కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పర్యవేక్షించాలని స్టేజ్ 2 గుత్తేదారు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీసీసీ పెట్రోల్ బంకుల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావివ్వొద్దు

**ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టి.. ఉద్యోగుల వేతనాల అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం, జీసీసీ డీఎం సందీప్ కుమార్**




**కెరమెరి/కాగజ్‌నగర్/తిర్యాణి 02:** జీసీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని ఉట్నూర్ జీసీసీ డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్ అన్నారు. గురువారం కెరమెరి, కాగజ్‌నగర్, తిర్యాణి మండల కేంద్రాల్లోని జీసీసీ పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకుల ఇంధన విక్రయాలు, గత ఏడాది ఆదాయ--వ్యయాల వివరాలు, నిర్వహణ రికార్డులను పరిశీలించి అనవసర ఖర్చులను తగ్గించి ఆదాయాన్ని పెంచేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు బంకుల నిర్వహణను పారదర్శకంగా కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు వేతనాల పెంపు కోరగా, వారి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నివేదిక సమర్పిస్తామని, నిబంధనల మేరకు పరిశీలించి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో జీసీసీ ఉట్నూర్ సీనియర్ మేనేజర్ సంతోష్ కుమార్, కాగజ్‌నగర్ మేనేజర్ మనోహర్, సిబ్బంది సత్యనారాయణ, ప్రకాష్, ప్రదీప్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమానికి అలీ సేవలు అభినందనీయం

## వీడ్కోలు సన్మానంలో జీసీడీఓ కొట్నాక శకుంతల ప్రశంస



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 02:** పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో విద్యార్థుల సంక్షేమం, వసతి గృహ అభివృద్ధికి వసతి గృహ సంక్షేమ అధికారి అలీ అందించిన సేవలు అభినందనీయమని జీసీడీఓ కొట్నాక శకుంతల అన్నారు. కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన అలీకి గురువారం స్థానిక పీఎంఆర్‌సీలో నిర్వహించిన వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విధి నిర్వహణలో నిబద్ధత, విద్యార్థుల పట్ల ఆప్యాయతతో అలీ మంచి అధికారిగా గుర్తింపు పొందారని కొనియాడారు. సేవాభావంతో పనిచేసే అధికారులు శాఖకు మంచి పేరు తీసుకొస్తారని పేర్కొన్నారు. భవిష్యత్‌లోనూ ఇదే అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ముందుగా ఏటీడీఓ చిరంజీవి, టీఎస్‌టిడబ్ల్యూటీయూ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్, కోశాధికారి కూడ్మేత అనంత్‌తో కలిసి అలీకి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారిణి సరిత, పీఎంఆర్‌సీ సిబ్బంది చంద్రమోహన్, ధనలక్ష్మి, చిరంజీవి, మహేష్, తిరుమల, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూలై 7న చలో విజయవాడ జయప్రదం చేయండి

## ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపు




**నరసరావుపేట, 02:** జూలై 7న చలో విజయవాడ జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోటిదాసు, పోరుమామిళ్ల సుబ్బరాయుడు లు గురువారం నరసరావుపేట పట్టణంలోని అవ్వారి భవనారాయణ భవన్లో జరిగిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ సమావేశంలో వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గడచిన రెండేళ్లలో మున్సిపల్ కార్మికుల సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయన్నారు. కార్మికులు పరికరాల కొరత తీవ్రంగా ఉందన్నారు. ఈ వర్షా కాలంలో పని భారం అధికమౌతుందని చనిపోయిన రిటైర్డ్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు సంప్రదాయంగా వొచ్చే పనుల కల్పన ఈ ప్రభుత్వంలో రెండేళ్లుగా జరగడం లేదన్నారు. డైలీ వేజ్ కార్మికులకు అడిట్ అబ్జెక్షన్లతో 5నెలలైనా వేతనాలు అందడం లేదని వారి జీవనం దుర్భరంగా మారిందన్నారు. వీటిపై క్షేత్ర స్థాయి నివేదికలు తెప్పించుకొని ప్రజారోగ్యం పారిశుధ్య సేవలు మెరుగు పర్చాలని పదే పదే వినతులు,ఆందోళనలు చేసినా చీమ కుట్టినట్టైనా ఈ ప్రభుత్వంకు లేదన్నారు. సంక్షేమ పథకాలు మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పారిశుధ్య ఇంజనీరింగ్ ఆఫీసు సిబ్బందికి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలైన బిఎలు, ఇంక్రిమెంట్లు, సరెండర్ లీవులు సత్వరం విడుదల చేయాలని అలాగే మున్సిపల్ రంగంలో పిపిపి విధానంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని తెచ్చి పనుల పర్యవేక్షణ నిర్వహణ థర్డ్ పార్టీకి అప్పజెప్పడం మున్సిపల్ నిబంధనలకు విరుద్ధమని, తక్షణం ఈ విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కనుక జిల్లాలోని మున్సిపల్ కార్మిక వర్గం పెద్ద ఎత్తున విజయవాడ ధర్నా చౌక్లు జూలై 7న తరలి రావాలని వారు పిలుపు నిచ్చారు. పల్నాడు జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ, ప్రజారోగ్యం పారిశుధ్య సేవలకై మున్సిపల్ బడ్జెట్లో 40% నిధులు ఖర్చు చేయాలని నిబంధన ఉంటే ఆమెరకు నిధులను ఖర్చు చేస్తున్నట్టు బిల్లులు పెడుతున్నారు తప్ప ఎక్కడ పరికరాల కొరత మరియు వాహనాల రిపేర్లు చేయించడం లేదని ఆఖరికి చీపుర్లు కూడా కార్మికులే సొంత డబ్బులతో కొనుక్కొని విధులు నిర్వహిస్తున్నారన్నారు. మున్సిపల్ స్థలాల్లో కార్మికులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాల్సిన ప్రభుత్వం ఆవైపు ఆలోచించడం లేదన్నారు. ఇంజనీరింగ్ వర్కర్స్ పార్క్ కూలీలకు స్కూల్ స్వీపర్లకు కనిస వేతనాలు 26వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కోటి దాసు ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దీనమ్మ, జక్రం డేవిడ్, కొండమ్మ, రాంబాబు, రాజా, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# హోళగుంద లో ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీ.

**ఆహార భద్రత సేవల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు.**

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి.**



**హోళగుంద,02:** మండల కేంద్రంలో గురువారం కేజీబీవీ హాస్టల్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,అంగన్వాడీ మరియు చౌక దుకాణాల ద్వారా ప్రజలకు అందుతున్న ఆహార భద్రతా సేవల పై రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా కేజీబీవీ హాస్టల్ నందు వంట శాల పరిశుభ్రత,త్రాగునీటి సౌకర్యం,ఆహార నిల్వ గదులు,ఆహార నాణ్యత,సరుకుల వినియోగం రికార్డులను పరిశీలించారు.మరియు విద్యార్థులకు అందుతున్న గుడ్ల సైజ్ మరియు తూకం తక్కువ ఉండడంతో వాటిని సత్వరమే మార్చి నాణ్యమైన గుడ్లను సరఫరా చేయాలని ఏజెన్సీని ఆదేశించారు.అనంతరం హాస్టల్ నందు నాణ్యమైన ఆహారం మెనూ ప్రకారంగా అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని.అయితే విద్యార్థులు చేయవలసినది శ్రద్ధగా చదువుకుని,ఉత్తమ పౌరులుగా ఎదిగి రాష్ట్రానికి ఉపాధ్యాయులకు,తల్లితండ్రులకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.భోజనం నాణ్యత వసతి గృహంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.మరియు విద్యార్థులు మాకు ఉప్మా వద్దు అన్ని చెప్పడంతో దానికి బదులుగా ఎగ్ ఫ్రైడ్ రైస్ విద్యార్థులకు అందజేయాలని మెనూ పుస్తకంలో మార్పు చేశారు.తదనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని ఆస్వాదించారు.మరియు ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో ఎక్కడ కూడా రాజీ పడవద్దని చెప్పారు.అదేవిధంగా పీడీఎస్ రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు.ఇందులో భాగంగా బియ్యం,పప్పులు,చక్కెర తదితర నిత్యావసర సరుకుల నిల్వలు పంపిణీ విధానం,స్టాక్ రిజిస్టర్,ఈ-పాస్ యంత్రాల ద్వారా పంపిణీ వివరాలను పరిశీలించారు.రేషన్ డీలర్ షాపుల్లో ప్రభుత్వ స్కానర్ ఏర్పాటు చేసి తద్వారా డబ్బు చెల్లింపునకు దోహదపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందిస్తున్న ఆహార భద్రత సేవల్లో అధికారులు కకృతిపడకుండా నిర్లక్ష్యం వహించిన,ఎక్కడ ఎలాంటి పొరపాటు జరిగినా ఏపీ ఫుడ్ కమిషనర్ సహించేది లేదని స్పష్టం చేశారు.అధికారులు న్యాయయుతంగా పనిచేయాలని అప్పుడే మన వృత్తికి గౌరవం దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓ తహసీల్దార్ లక్ష్మి రాజు, డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్,ఆలూరు డిప్యూటీ తహసిల్దార్ దీప,ఆర్ఐ మహేష్,ఐసిడిఎస్ సిడిపిఓ,సూపర్ వైజర్, ఎంఈఓ 2 కబీర్ సాబ్,విద్య కమిటీ చైర్మన్ ద్వారక నాథ్,ఆయా శాఖల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# శాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**హుజురాబాద్ టౌన్, జూలై 02:**
హుజురాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి గారు మరియు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ రొంటాల సుహాసిని మనోజ్ రావు గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీ=ా నరేందర్ గారు, వీ=ణా సునీత గారు, వార్డ్ కౌన్సిలర్స్ సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఓవర్ లోడుతో విద్యార్థులను తీసుకెళ్లొద్దు



**జగిత్యాల 02:** జగిత్యాల పట్టణంలో పాఠశాల విద్యార్థులను రవాణా చేసే ఆటో రిక్షా మరియు టాటా మ్యాజిక్ వాహనాల డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంజగిత్యాల జిల్లా ప్రతినిధి : ప్రజాక్రాంతి జులై 02 : జగిత్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చేతన్ నితిన్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కే..పురుషోత్తం రెడ్డి సూచనల మేరకు గురువారం జగిత్యాల ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో పాఠశాల విద్యార్థులను రవాణా చేసే ఆటో రిక్షా మరియు టాటా మ్యాజిక్ వాహనాల డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది ఆటో, టాటా మ్యాజిక్ డ్రైవర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.కరుణాకర్ ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా నిబంధనలు, పాఠశాల విద్యార్థుల సురక్షిత రవాణాపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. వాహనాల్లో అనుమతించిన సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించరాదని, పిల్లలను ఫుట్‌బోర్డు, వాహనం తలుపు వద్ద లేదా వాహనం వెలుపల కూర్చోనివ్వరాదని, పిల్లలు సురక్షితంగా కూర్చున్న తర్వాతే వాహనాన్ని నడపాలని సూచించారు.నిర్ణీత వేగ పరిమితులను పాటించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకపోవడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, విద్యార్థులను సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే ఎక్కించడం దించడం, వాహనాల బ్రేకులు, టైర్లు, లైట్లు, ఇండికేటర్లు, హారన్ తదితరాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్ వంటి అన్ని చెల్లుబాటు అయ్యే పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని, ట్రాఫిక్ సంకేతాలు, ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటించాలని తెలిపారు. వర్షాకాలంలో, పాఠశాలల పరిసరాల్లో మరియు రద్దీ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచిస్తూ, పాఠశాల విద్యార్థుల ప్రాణ భద్రతే ప్రతి డ్రైవర్ యొక్క తొలి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ బి.మల్లేష్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, ఆటో రిక్షా, టాటా మ్యాజిక్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి


**ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.**



జగిత్యాల జిల్లా ప్రతినిధి,జూలై 28:
జగిత్యాల జిల్లా మెట్పల్లి అర్బన్ కాలనీలో నిర్మాణ దశలో ఉన్న హెల్త్ సెంటర్‌తో పాటు కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట వద్ద నిర్మిస్తున్న హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూహెల్త్ సెంటర్ నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణంతో పాటు తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ప్రహరీ, రహదారి వంటి సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు చేరేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు.అనంతరం మెట్పల్లి పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు తప్పనిసరిగా నమోదు అయ్యేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని, అవసరమైన మార్గదర్శకాలు అందిస్తూ ప్రజలకు సహాయ సహకారాలు కల్పించాలని సూచించారు. నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు నరసింహారావు, జీవాకర్ రెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) సుజాత, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వైద్యశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై లైంగిక దోపిడీ కేసులో ఆటో డ్రైవర్ అరెస్ట్




**కరీంనగర్ 02:** కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికను ప్రేమ పేరుతో మోసం చేసి పలుమార్లు లైంగికంగా దోపిడీ చేసిన ఆటో డ్రైవర్ గనుకుండ్ల మురళీకృష్ణను పోలీసులు అరెస్టు చేశారు. వివాహం చేసుకుంటానని నమ్మించి రెండేళ్లుగా బాలికపై లైంగిక దాడులకు పాల్పడినట్లు, అనంతరం బలవంతంగా తీసుకెళ్లి అత్యాచారం చేసినట్లు బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ పర్యవేక్షణలో గాలింపు చేపట్టి మమ్మకల్ శివారులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని అంగీకరించడంతో ఘటనలో ఉపయోగించిన మోటార్‌సైకిల్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ నిరంజన్ రెడ్డి తల్లిదండ్రులు పిల్లల రవాణా కోసం ఉపయోగించే డ్రైవర్ల వివరాలు తెలుసుకోవడంతో పాటు వారి ప్రవర్తనపై నిఘా ఉంచాలని, విద్యార్థులతో అసభ్యంగా లేదా చట్టవిరుద్ధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గ్రామాభివృద్ధి ప్రథమ ధ్యేయం.



**కమాన్ పూర్ , జూలై 2:** గ్రామాభివృద్ధి ప్రథమ ధ్యేయమని గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప-శ్రీనివాస్ అన్నారు.గురువారంపెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలో సిసి రోడ్డు, పలు అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప- శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప -శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యంకు గురైన ముర్మూర్ గ్రామం లో నూతనంగా గెలుపొందిన మన సర్పంచ్ మగ్గిడి స్వరూప - శ్రీనివాస్ అభివృద్ధికి నోచుకోని మన గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ పాలన లో తన మార్పు ను చూపిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. గెలిచిన రోజు నుండి నేటి వరకు నిరంతరంప్రజాసంక్షేమ పథకాలను ప్రజలకు అందాలని పరితపిస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టారు.ఆర్ ఒ ప్లాంట్ రిపేర్,వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న చెట్లను తొలగించడం,శానిటేషన్ నిర్వహణ,ముఖ్యంగా ప్రధాన రోడ్ లో లైట్లు లేనందున ప్రజలు ప్రమాదాలకు గురై పలువురు తమ ప్రాణాలను కోల్పోయారు.ఇలాంటి పరిస్థితులను గమనించిన సర్పంచ్ లైట్లను అమర్చి వెలుగులు నింపారు. అదేవిధంగా కబ్జాకు గురి అయిన శ్మశాన వాటిక భూమినీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చొరవ తో ఆ స్థలాన్ని కబ్జా కోరల నుండి విముక్తి చేసారు.ప్రజా పాలన లో భాగంగా ఊర పోచమ్మ ఆలయం వద్ద 5 లక్షల ఎన్ ఆర్ ఇజీ ఎస్ నిధుల తో సిసి రోడ్ నిర్మాణం కొరకు గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప- శ్రీనివాస్ కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప- శ్రీనివాస్, వార్డు సభ్యులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# రైతు వేదిక, వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్..



**జమ్మికుంట, జూలై 2:** ఆబాది జమ్మికుంట రైతు వేదికలో లో గురువారం రోజున ముఖ్య అతిధిగా మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తుమ్మల నాగేశ్వర్ రావు తెలంగాణ వ్యవసాయ శాఖామాత్యులు రైతులకు అందించిన పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని వీక్షించి తదనంతరం అధిక సాంద్రత పత్తి సాగు లేదా క్లోజర్ స్పేసింగ్ సాగు విధానం పై ఆసక్తి గల రైతులకు పత్తి విత్తనాల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏవో, ఏఈఓ లు, మార్కెట్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.